




నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 17 జూలై 2025


## విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాలల విద్యతోనే సాధ్యం కలెక్టర్

- పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్
- విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాల పైనే ఆధారపడి ఉంది..
- విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే




మిగతా 4లో

## ఈరోజు నర్సాపూర్లో ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పర్యటన

–కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పంపిణీ



కొల్చారం మేజర్ న్యూస్ : ఈరోజు ఉదయం 10 గంటలకు నర్సాపూర్ పట్టణంలో గల సాయి కృష్ణ గార్డెన్ నందు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గానికి మంజూరైన కొత్త రేషన్ కార్డులను మరియు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అందించడం జరుగుతుంది కావున కొల్చారం మండలంలోని కొత్త రేషన్ కార్డు మంజూరైన లబ్ధిదారులు కళ్యాణ్ లక్ష్మీ లబ్ధిదారులు ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశ్వర గౌడ్ ఒక పట్టణంలో తెలిపారు.

## నాణ్యమైన విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

- నాణ్యమైన బోధనతోనే శిక్షణ విజయాలు
- గుణాత్మక విద్య సమాజ మార్పుకు మూల స్తంభం
- గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ : జిల్లా కలెక్టర్ ప్రవీణ్య




మిగతా 4లో

## మహిళ శక్తికి నూతన ఊపిరి ప్రభుత్వ ప్రోత్సాహం



- హార్దికంగా స్వయం సమృద్ధికి మహిళలకు ప్రభుత్వం అండ
- మహిళా సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ
- 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...
- ప్రమాదాల్లో మృతి చెందిన మహిళ సభ్యుల కుటుంబాలకు 12 లక్షల బీమా పత్రాలు అందజేత...

మిగతా 5లో

## త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన : పోలీస్ కమిషనర్ అనురాధ

- పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన సిపి
- కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకుని యజమానులకు అప్పగించాలి
- అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి
- ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి
- ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలి
- ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి




మిగతా 8లో

## కబ్జా నుంచి క్రీడా ప్రాంగణం స్వాధీనం



మిగతా 4లో

## ఆపదలో అండగా యువ నాయకురాలు,రాజనరసింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనర్సింహ



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్: ఆపదలో ఉన్నవారికి రాజనరసింహ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని టేక్మాల్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు.బుధవారం రోజు టేక్మాల్ మండల పరిధిలోని చంద్రుతాండకు చెందిన టేక్మాల్ సొసైటీ డైరెక్టర్ కాట్రోత్ చందర్ నాయక్ కు రాజనరసింహ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల తన స్వంత పొలంలో పనులు చేస్తున్న క్రమంలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యారు.హైదరాబాద్ బహదూర్ పల్లిలోని ఎస్ వి ఆసుపత్రిలో చికిత్స పొంది డిచార్జి అయ్యారు.ఇట్టి విషయాన్ని గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు " దామోదర రాజనర్సింహ" యువ నాయకురాలు,రాజనసింహ ఫౌండేషన్ చైర్మన్ "త్రిష రాజనర్సింహ" గారి దృష్టికి మండల నాయకులు తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన త్రిషమ్మ మానవత దృక్పథంతో స్పందించి రాజనరసింహ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు.వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉ ంటామని బరోసానిచ్చారు. టేక్మాల్ మండల నాయకులు, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఈ యొక్క ఆర్థిక సహాయం అందజేసారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల పార్టీ అద్యక్షులు నిమ్మ రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మహేష్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖాజా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్,మాజీ సర్పంచ్ సర్దార్,మండల సీనియర్ నాయకులు సక్రు నాయక్,చందర్,సంగయ్య,మదన్ లాల్,వివిధ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయ గౌడ్,జగదీష్, సంగమేశ్వర్, సాయిశేషు గౌడ్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రికి సన్మానం



కొండాపూర్ మేజర్ న్యూస్ : నూతనంగా సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమితులైన కార్మిక శాఖ మంత్రి వివేక్ సంగారెడ్డికి వచ్చిన సందర్భంగా .ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు మంత్రి వివేక్‌ను కలిగి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా అభివృద్ధికి తన పూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లా స్థాయిలో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## తూప్రాన్ లో ఆర్టీసీ బస్సు పాస్ కౌంటర్ తిరిగి ఏర్పాటు చేయాలి

**- సుమారు నెలరోజులు నుంచి విద్యార్థులకు ఇబ్బందులు అష్ట కష్టాలు పడుతున్న విద్యార్థులు తూప్రాన్ బస్టాండ్ పై అధికారులు చిన్న చూపు**




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణం కేంద్రంలోని తూప్రాన్ ఆర్టీసీ బస్సు పాస్ కౌంటర్ ను ఎత్తివేయడం బాధాకరమైన విషయం గతంలో తూప్రాన్ లో రోజుకు బస్సు పాస్ కౌంటర్ 15 వేల రూపాయలు వచ్చేది కానీ కొందరి అధికారుల కావాలని రద్దు చేశారు విద్యార్థులకు ఇబ్బందులు పట్టించుకోని బుధవారం బస్సు పాస్ కౌంటర్ ను తిరిగి ఏర్పాటు చేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు, తూప్రాన్ ఆర్టీసీ బస్టాండ్ బస్ కౌంటర్ ఎత్తివేయడంతో నిరసన వ్యక్తం చేశారు దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు నాయకులు చొరవ తీసుకొని తూప్రాన్ బస్టాండ్ లో బస్సు పాస్ కౌంటర్ ను తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, చేయని విడలా పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తా చేస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు.

## నేడే ఆషాఢ మాసం ప్రత్యేక పూజలు




మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మహంకాళి దేవాలయంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నేడు ఆషాఢ మాసం ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయని రెడ్డి సంఘం అధ్యక్షుడు తోట వెంకట్ రెడ్డి బుధవారం రోజున మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.మహిళలు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

## కౌడిపల్లి తహశీల్దార్ గా జి కృష్ణ పదవి భాధ్యతలు స్వీకరణ



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి తహశీల్దార్ గా జి కృష్ణ బుధవరం నాడు పదవి భాధ్యతలు స్వీకరించారు. తను మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఇక్కడికి బదిలీ పైన వచ్చినట్లు, ఇక్కడ పనిచేసిన ఆంజనేయులు మనోహరబాద్ మండల్ కు బదిలీపై వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ జహీర్, ఆర్ఐ శ్రీహరి, సర్వేయర్ మొగులయ్య, మరియు కార్యాలయ సిబ్బంది జి మహేష్, పి మహేష్ , ప్రియాంక, బాలమని, కవిత శుభాకాంక్షలు తెలియజేశారు.

## తూప్రాన్ ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ తాసిల్దారుగా చంద్రశేఖర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి శాలువాగప్పి సన్మానించారు,ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 23వ వార్డు రవీంద్ర నగర్ లో బోనాల జాతర



సంగారెడ్డి మేజర్ న్యూస్ : పట్టణంలోని 23వ వార్డు రవీంద్ర నగర్ లో బుధవారం నాడు శ్రీ పోచమ్మ దేవాలయం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 23వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శరత్ చంద్ర, పోచమ్మ దేవాలయం కమిటీ మెంబర్స్ పాండు, నాగరాజు, శివ, సుధాకర్, రవి, సురేష్, భవాని శ్రీను మరియు దేవాలయ కమిటీ సభ్యులు, చిరు, మాజీ కౌన్సిలర్లు కోవూరు శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, గుండు రవి, మరియు కాంగ్రెస్ నాయకులు సునంద్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ అమ్మవారి ఆశీర్వాదం, చల్లని చూపు అందరిపై ఉండాలని మనసారా కోరుకున్నారు.

## ఎల్‌ఓసి చెక్కును అందజేసిన

### మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ నాగధార గ్రామ పరిధిలోని ఎర్రగుంట తండాకు చెందిన గామిని బాయ్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును బుధవారం లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పండరి, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ కౌన్సిలర్ విట్టల్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సేట్, మాజీ కో ఆప్షన్ సభ్యులు లయాక్, మచ్చేందర్, నాగరాజు గుండప్ప, పండరి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాలి కుల దైవానికి న్యాయం చేయండి

**- సీఐ కి వినతి పత్రం అందజేత - పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని పద్మశాలీలందరికీ సంబంధించిన పద్మశాలి భవనాన్ని గొల్ల కేరి పద్మశాలి కుల దైవానికి సంబంధించిన కొందరు వ్యక్తులు మాదేనని మాపైన చేస్తున్న దౌర్జన్యం పై చట్టపరమైన చర్య తీసుకొని పట్టణ పద్మశాలి కుల దైవానికి న్యాయం చేయాలనీ పట్టణ సీఐ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. సదాశివపేట పట్టణంలో పద్మశాలీలకు సంబంధించిన గతంలో నాలుగు కులదైవాలు ఉండేవి, అలాంటి సమయంలో పట్టణంలోని అన్ని కులదైవాలకు సంబంధించిన పెద్దమనుషులు మా కులము యొక్క అభివృద్ధి కొరకు గొల్ల కేరి యందు కొంత స్థలము కొనుగోలు చేయడం జరిగింది. ఈ స్థలము సదాశివపేట పద్మశాలి అందరికీ సంబంధించినవి దీనిని ధ్రువపరిచే డాక్యుమెంటు నెంబర్ 131/1982 ఇట్టి స్థలం మున్సిపాలిటీ యందు పద్మశాలి యువజన సంఘం పేరుపైన ముటేషన్ కాబడి ఉన్నది. అయితే దీనిని గొల్ల కేరి లోని చింత గోపాల్ తండ్రి చింత నాగభూషణం, మధునాల నర్సింహులు తండ్రి మధునాల ముత్తయ్య, చింత ఆనంద్ తండ్రి శ్యాం రావు అనే వ్యక్తులు ఇది మాదే అని వాదిస్తున్నారు. మేము వెళ్లి ఇది అందరికీ సంబంధించినదని చెబితే మాపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్తారో వెళ్ళండి ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి ఇది మాదే అని మూర్ఖంగా వాదిస్తున్నారు. కావున తమరు మాకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయగలరని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కి మనవి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు విశ్వనాథం, కోశాధికారి గుండు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నక్క పప్పీ, మునిపల్లి రామకృష్ణ, గుండు రవి, పట్నం సురేష్, గున్నాల సత్యం, గడీల బాబు, పొన్న మారుతి తదితరులు పాల్గొన్నారు.

# దాతలకు వెలువెత్తిన ప్రశంసల జల్లు

మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మానవ సేవయే మాధవ సేవగా భావించిన మండల కేంద్రానికి చెందిన మద్దెల రాజయ్య, అగుర్ల శివలింగం,వంజరి భూపతి,న్యాలపల్లి చంద్రశేఖర్, ఇరుకుళ్ళ శ్రీశైలం,బాషుపల్లి లక్ష్మణ్ బుధవారం రోజున అరుణాచల శివ రమణ మహర్షి వారి ఆశీస్సులతో తయారుచేసిన వైకుంత దామం రథాన్ని గ్రామ ప్రజల కోసం బహుకరించారు. ఈ సందర్బంగా దాతలు మాట్లాడుతూ గ్రామం కోసం తోచిన పూర్తి సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకు రావడం జరిగిందన్నారు. సహాయం చేయాలనే ఆలోచన ఉంటే బీదరికం అడ్డురాదన్నారు.గ్రామానికి ఏమి చేయాలనే ఆలోచన గత రెండు సంవత్సరాలుగా పలువురు గ్రామస్థులతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.గ్రామంలో ఉన్న వారు ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం రోజుకు ఒక్క నిమిషమైన ఆలోచించి గ్రామాభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు.వైకుంత రథాన్ని బహుకరించిన దాతలకు గ్రామస్థుల ప్రశంసల జల్లులు వెల్లివిరిశాయి.జీవనోపాధిని



కొనసాగిస్తూ గ్రామ ప్రజల కోసం అంకిత భావంతో పని చేయడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. అడ్డురాతోటి వారికి సహాయం చేయాలనే తపన కలిగి ఉండాలన్నారు.

## పాతకేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కి బోనాల సమర్పణ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణం, పాతకేరిలోని స్థానిక శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణం నుండి శ్రీ దుర్గాభవాని మాత మందిరం వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలను పద్మశాలి కుల బంధువులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కుమారుడు చింతా సాయినాథ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించి బోనాలను ప్రారంభించారు. పట్టణ పద్మశాలి సేవాసంఘం నాయకులు చింతా ఆనంద్, మధునాల నర్సింలు, చింతా శేఖర్, పట్టణ అధ్యక్షులు మేకల జనార్ధన్ పాల్గొన్నారు. ఆశాడ మాస సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు బోనాలను దుర్గాభవాని మాతకు మరియు ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మనోహర్ గౌడ్,



పద్మశాలి సంఘం అధ్యక్షులు చిల్వేరి రవి, కార్యదర్శి కొంగరి ప్రభు, గాజుల కృష్ణ, మాణిక్యం, పరామదాసు, న్యాలం ఫణి కృష్ణ, రుమాండ్ల రాజు, నెల్లి కృష్ణ, ఆర్.ప్రకాష్, జగదీశ్వర్, అమృతం స్వామి, చిల్వేరి వెంకటేశం, బిజ్జ రాజు, రామ కృష్ణ, బాబు, కొంగరి నర్సింలు, సోమ శంకర్, పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ని సన్మానించిన : బి ఆర్ ఎస్ జిల్లా కార్యదర్శి ర్యాకం శ్రీరాములు



దుబ్బాక మేజర్ న్యూస్: స్వచ్ఛ భారత్ అభియాన్ 2015 పథకం కింద జాతీయ ఆరోగ్యం మిషన్ నాణ్యత విభాగం వారు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రకటించిన నాణ్యత సూచిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో గల సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఉత్తమ పెండ్లి ఏరియా ఆసుపత్రిగా తెలంగాణ రాష్ట్రం నుండి ఐదు లక్షల నగదు పురస్కారానికి ఎంపికైందని అలాగే కాయకల్ప విభాగంలో 90 నుండి 100 మార్కులు పొంది రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచి ఒక లక్ష రూపాయల నగదు పురస్కారానికి ఎంపికైనందున డాక్టర్ యువరాజ్ సింగ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.... గడిచిన సంవత్సరలలో దుబ్బాక ప్రభుత్వం దవాఖాన సాధించిన విజయాలు జనవరి 25 నుండి మే 2025 వరకు ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఈ హెచ్ ఎం ఐ ఎస్ ఆన్లైన్ ఓపి రిజిస్ట్రేషన్ సేవలను రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచిందన్నారు. డయాలసిస్ విభాగంలో 2024 నాల్గవ క్వర్టర్ కి సంబంధించి రాష్ట్రంలో ఉత్తమ డయాలసిస్ సెంటర్ గా దుబ్బాక ఎంపికైనది ఆరోగ్యశ్రీ విభాగంలో అత్యధిక సర్జరీలను చేసిన ఏరియా ఆస్పత్రిగా రాష్ట్రంలో మొదటి స్థానం నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి బి ఆర్ ఎస్ మండల నాయకులు మద్దెల చంద్రం ఆకారం మాజీ సర్పంచ్ దప్పు రాజనర్స్ భూమేష్ ఆరోగ్య మిత్రులు కమటం శ్రీహరి గాజుల నవీన్ మహిపాల్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్'లో బుధవారం బోనాల ఉత్సవాలను స్థానికులు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నీలామని దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ప్రకృతి మాతను పూజిస్తూ బోనాల ఉత్సవాలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖ:సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలు, స్థానికులు, మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి'ని ఘనంగా సన్మానించారు. కాలనీ మహిళా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి బోనాలతో మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శేఖర్, గణేష్, జనార్దన్, రాజేశ్వరి, ఇందు, పుష్ప, ముత్యాలు, బాల కృష్ణ, నాగేశ్వర్ రావు, సింహాచలం, పండు, రమణ, వేంకట్ రావు, ప్రిన్స్, సాయి, జయరాం, ఢిల్లీ, ప్రసాద్ మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్ల పరిశీలన ఘటనపై అధికారుల స్పందన : డి.ఈ లక్ష్మణ్

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన దుర్ఘటన గ్రామస్థులను కలచివేసింది. శనివారం ఇంటిపై బోరు పైపులు పెడుతుండగా, 11 కె.వి లైన్ సప్లైకి సంబంధించిన విద్యుత్ వైర్లు తగిలి చాకలి మానేయ (46) కుమారుడు వెంకటేశం ( 22) దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనపై బుధవారం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజినీర్ లక్ష్మణ్, కొండాపూర్ ఏఈ సిద్దిరాజ్‌తో కలిసి గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని విద్యుత్ లైన్ల పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకరమైన లైన్లను గుర్తించారు. వెంటనే అవసరమైన మరమ్మతులు చేసి, సమస్యలను తొలగిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నగేష్, గ్రామంలోని విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ లైన్లు ఇండ్ల మీదుగా వెళ్తుండటం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, వెంటనే అవి తొలగించి భద్రతతో కూడిన మార్గాల్లో విద్యుత్ సరఫరా ఏర్పాటుచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. . గ్రామంలో భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

### - మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్




కోహెడ మేజర్ న్యూస్:రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో ఈరోజు కోహెడ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ విఫలమైందని,గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు.వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని,పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## జాతీయ ఫైలేరియా నివారణ వారోత్సవం

### ప్రజల్లో అవగాహన సదస్సులో పాల్గొన్న కార్పొరేటర్స్ సింధు ఆదర్శ్ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యాలయం లో ప్రైమరీ హెల్త్ కేర్ వైద్యుల ఆధ్వర్యంలో జాతీయ ఫైలేరియా నివారణ వారోత్సవం (ఆగస్ట్ 10 నుండి 25 వరకు) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ – ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేస్తున్న డి ఈ సి అల్బెండజోల్, ఇవెర్మెక్టిన్ మాత్రలను తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ మందుల సేవనంతో బొద్దు వ్యాధి (ఫైలేరియా) నుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు. అలాగే వ్యాధి వ్యాప్తికి దోహదపడే దోమల పెరుగుదలను నియంత్రించేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలను నియంత్రించాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమం లో ఆర్.సి.పురం ప్రైమరీ హెల్త్ కేర్ డాక్టర్ కల్పన, బస్తీ దవాఖాన డాక్టర్ స్రవంతి, ఆషూతోష్, సిబ్బంది భాస్కర్ రెడ్డి, మల్లేశం, ఏ.ఎన్.ఏం సారా, సూపర్వైజర్ సరిత, ఎల్.ఐ.జీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, విద్యుత్ నగర్ ప్రెసిడెంట్ అజీమ్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ, మైనార్టీ సెక్రెటరీ గౌస్, మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాలల విద్యతోనే సాధ్యం కలెక్టర్

**పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్**

**విద్యార్థుల బంగారు భవిష్యత్తు పాఠశాల పైనే ఆధారపడి ఉంది..**

**విద్యార్థులను ప్రతిరోజు పాఠశాలకు పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే**





కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం దేశ్య తండా ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలకు రాని విద్యార్థుల గురించి ఉపాధ్యాయులను అడిగి ఆరా తీశారు.

వరుసగా రెండు మూడు రోజులుగా పాఠశాలలకు రాని విద్యార్థుల ఇల్లు ఇల్లు తిరిగి. పాఠశాలకు విద్యార్థులను ఎందుకు పంపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నరూ. పాఠశాలకుఒక్కరోజు దుమ్మా కొట్టకుండా ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు రావాలని సూచించారు. ప్రతిరోజు పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడిచిందన్నారు.ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు



కల్పిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారన్నారు. వ్యవసాయ పనులని ,పండుగలని ఏ ఇతర పనుల కారణంగా పిల్లలను తీసుకువెళ్లద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు స్కూల్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు..ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది

**నాణ్యమైన బోధనతోనే శిక్షణ విజయాలు** **గుణాత్మక విద్య సమాజ మార్పుకు మూల స్తంభం**

**గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలో తనిఖీ : జిల్లా కలెక్టర్ ప్రవీణ్య**

పటాన్ చేరు మేజర్ న్యూస్: పటాన్ చేరు పట్టణ పరిధిలోని గౌతమ్ నగర్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రవీణ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ.... పాఠశాలలోని ప్రీ, ప్రైమరీ విద్యార్థులతో అమే మాట్లాడారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆమె అడిగి తెలుసుకున్నారు.
అంగన్వాడి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆమె తెలిపారు. విద్యార్థులకు ఆంగ్ల విద్యను బోధించడం ద్వారా కార్పొరేట్





పాఠశాలల,విద్యార్థులతో సమానంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణించే అవకాశం ఉందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికారి దేవుజ, పాఠశాల ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

# కబ్జా నుంచి క్రీడా ప్రాంగణం స్వాధీనం

**కోర్టు తీర్పుతో క్రీడా ప్రాంగణం బోర్డు ఏర్పాటు – త్వరలో మినీ స్టేడియంలో ఏర్పాటు :జిల్లా క్రీడా యువజన శాఖ అధికారుల వెల్లడి**

జిన్నారం మేజర్ న్యూస్:గత కొన్ని సంవత్సరాలుగా కబ్జాకు గురైన క్రీడా స్థలం కోర్టు తీర్పుతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే సంఖ్య : (254) 2015లో 4.24 గుంటల స్థలాన్ని అధికారులు క్రీడా ప్రాంగణానికి కేటాయించారు. 2017లో క్రీడా శాఖ అధికారులు క్రీడా ప్రాంగణాన్ని పంచనామా చేసి ఏర్పాటు చేశారు. కాగా క్రీడాస్థలం తమదేనంటూ కొంతమంది వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన కోర్టు స్థలంపై పూర్తిహక్కులు క్రీడా శాఖకే చెందుతాయని తీర్పును వెలువరించింది.ఈ మేరకు క్రీడా, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా కబ్జాకు గురైన క్రీడా ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించారు.ఈ సందర్భంగా జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి కాసిం బెగ్ సీనియర్ అసిస్టెంట్ అభినవ్ కుమార్ మాట్లాడుతూ... క్రీడా ప్రాంగణానికి 2 కోట్ల 65 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు. క్రీడా ప్రాంగణ అభివృద్ధికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మినీ



స్టేడియం గా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషన్, సిఐ ఎం.రవీందర్ రెడ్డి, ఎస్సైలు దశరథ్, కృష్ణారెడ్డి, ఆర్వో నర్సింలు, ఆర్ఐ జయప్రకాష్ నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వార్డు ఆఫీసర్లు ,మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# సొమ్ము ఒకరిది సోకు మరొకరిది

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను టిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్టు చెప్పడం సిగ్గుచేటు**



చేర్యాల మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఈనెల పథకంలో భాగంగా మంగళవారం రోజు చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట మండలాలకు చెందిన లబ్ధిదారులకు కలెక్టర్ ఆఫీసులో ప్రోసిడింగ్ పేపర్ అందజేయడం ఈ విషయంపై బిఆర్ఎస్ నాయకులు వారి నాయకులు వలనే ఇందిరమ్మ ఇండ్లు వచ్చినట్టు వారే ఇచ్చినట్టు మాజీ సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే పల్లాకు పాలాభిషేకం చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులు తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను సిద్దిపేట కలెక్టర్ ఇస్తే,కెసిఆర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం ఏంటని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇచ్చిన ప్రోసిడింగుల మీద సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోటోలు ఉన్నాయి కానీ, మీ బిఆర్ఎస్ నాయకుల ఫోటోలు ఉన్నాయా అని పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ నిలదీశారు.ఇకనైనా మీ నాయకులకు, కార్యకర్తలకు చెప్పండి. గత పది సంవత్సరాలు మీరు మాముళ్ళు తీసుకొని, మీకు నచ్చిన వారికి బీసీ బందులు, దళిత బందుల పేరు చెప్పి అక్రమ వసూలు చేసిన ఘనత మీది. నియోజకవర్గంలో ఏ పని చేయని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడము సిగ్గుచేటు అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో వచ్చిన ఇందిరమ్మ పట్టాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్టు సంబరాలు చేయడం సమాజానికి సిగ్గుచేటు. ఇక నుండి అయినా ఇలాంటి చర్యలు మానుకొని ఒక బాధ్యతాయుతమైన ఎమ్మెల్యేగా పని చేసి మీకు ఓటు వేసినందుకు పని చేస్తే మంచిది అని తెలిపారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగడుగున అడ్డుకోవడం జరుగుతుంది అని జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, అసెంబ్లీ అధ్యక్షులు కర్క సంతోష్ రెడ్డి, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమని బాలరాజు, కొమురవెల్లి మండల అధ్యక్షుడు ఎరుపుల రాజు, దూల్మిట్ల మండల అధ్యక్షుడు దారావత్ సుమన్, ఆరుట్ల వినీత్ చేరియల టౌన్ నాయకులు బొడిగ రమేష్,నీలం సన్నీ, ఇమ్మడి రాజు,మేడిచేల్మి రాకేష్, సొంటే విక్రమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట రైతుల రుణమాఫీ జాబితా విడుదల..



రామాయంపేట మేజర్ న్యూస్ :మండల కేంద్రానికి సంబంధించి 430 మందికి గాను 2,65,76,873,00 రుణమాఫీ జరిగినట్లు మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమ్య తెలిపారు.రుణమాఫీ అయిన రైతుల జాబితాను గ్రామపంచాయతీ ఆవరణలో ఫ్లెక్సీలను వేయించామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చెయ్యలేదని విమర్శించడం తగదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట కట్టుబడి ఉండి ఏకకాలంలోనే రైతులందరికీ రు-ణమాఫీ చేసి రైతుల ఆపద్బాంధవుడుగా నిలిచారన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రిగా గెలిచిన తర్వాత తొలి సంతకం రుణమాఫీ పై చేశారని అలాగే 2025 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి, రుణమాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీ ఘనత కొనియాడారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తెరిచి చూడాలని పలుమార్లు కాంగ్రెస్ పార్టీ విమర్శించడం తగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,ఐపిఎస్



కోహెడ మేజర్ న్యూస్:పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపిఎస్.రిసెప్షన్ లో ఏ విధంగా దరఖాస్తులు నమోదు చేస్తున్నారు ఏ విధంగా డిస్పోజల్ చేస్తున్నారు తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను,సీజ్ చేసిన వాహనాలను,రిసెప్షన్ రికార్డ్,రైటర్ రూమ్ పరిశీలించారు.బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి ఇసుక,జూదం,పిడిఎస్ రైస్,అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.(విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు.సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు.ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని



తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు.పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్,హుస్నాబాద్ ఎసిపి సదానందం,హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్,కోహెడ ఎస్ఐ అభిలాష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్తీక్,కోహెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు



తూప్రాన్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును బుధవారం మైనంపల్లి హనుమంతరావు గారి నివాసంలో తూప్రాన్ ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకుడు మర్యాదపూర్వకంగా కలిసారు

ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం లోని తూప్రాన్ ఉమ్మడి మండలంలోని అభివృద్ధి పనులను విషయంలో మనోరహాబాద్, తూప్రాన్, కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు, రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : అంకిత భావంతో పని చేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఎంఈఓ బచ్చల సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, పి.పద్మ, శ్రీ చరణ, లకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు, పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ బుధవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఎదుగుదలకు కృషిచేసిన ఉపాధ్యాయులను మనం గౌరవించుకోవాలని అన్నారు. బదిలీపై వెళ్లడం సర్వసాధారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పి సంతోష్ కో ఆప్షన్ నెంబర్ అజముద్దీన్ గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ శక్తికి నూతన ఊపిరి ...ప్రభుత్వ ప్రోత్సాహం

- హార్దికంగా స్వయం సమృద్ధికి మహిళలకు ప్రభుత్వం అండ
- మహిళా సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజి రుణాల చెక్కుల పంపిణీ
- 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...
- ప్రమాదాల్లో మృతి చెందిన మహిళ సభ్యుల కుటుంబాలకు 12 లక్షల బీమా పత్రాలు అందజేత...





పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు పట్టణ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన, ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య , ఎమ్మెల్సీ అంజిరెడ్డి–లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని 618 మహిళా సమైక్యాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు మంజూరైన 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల ఆయా గ్రూపు సభ్యులకు అందజేశారు. ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది.కాబట్టి నియోజకవర్గంలో సుమారుగా 7వేలకు పైగా మహిళ సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరంగా ఉంది అని ఆయన అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఉంటూ బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటూ రకరకాలు గా కిరాణా దుకాణం మొదలుకొని ఉన్నత స్థాయి వరకు చేరుకోవడం వారి కృషికి అయన అభినందనలు తెలిపారు.

మహిళ సమైక్య సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవుజ, డి ఆర్ డి ఏ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, కమిషనర్ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నాగేష్ యాదవ్, డి.ఎస్.పి ప్రభాకర్, తాసిల్దార్లు ,ఎంపీడీవోలు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు , మహిళా సమైక్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





# యువతి ఉరివేసుకొని ఆత్మహత్య



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిదిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ మదహ(15) అనే బాలిక ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ కాగా పై చదువుల కొరకు ఇంటర్మీడియట్ మైనారిటీ కాలేజ్ కామారెడ్డిలో సీటు వచ్చినందున,ఆర్థిక పరిస్థితి బాగా లేనందున పై చదువు వద్దని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి చెంది బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని మృతురాలి తల్లి మదీనా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

# త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన : పోలీస్ కమిషనర్ అనురాధ

- పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటిన సిపి
- కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకుని యజమానులకు అప్పగించాలి
- అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి
- ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలి
- ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలి
- ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వార్షిక తనిఖీల్లో బాగంగా జిల్లా కేంద్రంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున సిపి అనురాధ సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను , సీజ్ చేసిన వాహనాలను ,రిసెప్షన్ రికార్డు ,రైటర్ రూమ్ పరిశీలిం చారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో వివిధ కేసులలో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకొని సంబంధిత యజమానులకు అప్పగించాలని సంబంధిత ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ కు ఎస్ ఐ లకు సూచించారు.అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.త్వరలో జరుగనున్న స్థానిక







సంస్థల ఎన్నికల దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి త్వరగా సమస్యలను పరిష్కరించాల న్నారు. ఆన్లైన్ గేమ్స్ ,ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలన్నారు.ఇసుక జూదం ,పి డి ఎస్ రైస్,అక్రమ రవాణా జరుగకుండా నిఘా పెంచాలన్నారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

(విపిఓ) విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని తెలిపారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు.సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.

డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి




ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ విష్ణు ప్రసాద్,త్రీటౌన్ ఎస్ఐలు వెంకటేశ్వర్లు, మల్లేశం గౌడ్, చంద్రయ్య, హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతి రెడ్డి, శ్రీహరి, రాములు, అశోక్, సీసీ నితిన్ రెడ్డి, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి. మరియు త్రీటౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దోసపల్లి లో పల్లె ప్రకృతి వనం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

-చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించాలి అంటున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం - పల్లె ప్రకృతి వనం పార్క్ ధ్వంసం చేసి చెట్లను తొలగించిన కాంగ్రెస్ బడా నాయకుడు - గ్రామస్తులతో కలిసి అధికారులకు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



రేగోడు మేజర్ న్యూస్: పల్లె ప్రకృతి వనం( పార్క్)ను ఆనవాలు లేకుండా జెసిబి తో ధ్వంసం చేసి సుమారు పది ఫీట్లు పెరిగిన చెట్లను మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన బడ నాయకుడు తొలగించడం జరిగిందని మండల కేంద్రమైన రేగోడు లో బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ దత్తారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూపర్డెంట్ రమేష్, జిల్లా అధికారులతో పాటు రేగోడు పోలీస్టేషన్ లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుచ్చయ్య, సీనియర్ యువ నాయకులు గుర్నాథ్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి అధికారులకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు, వారు మాట్లాడుతూ మండలం లోని దోసపల్లి గ్రామంలో సర్వే నం 01 లో 20 గుంటల స్థలం లో ఉన్న పల్లె ప్రకృతి వనాన్ని అప్పటి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విజయ లక్ష్మి గురునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గత ప్రభుత్వం2021 సంవత్సరంలో మెక్కలు నాటి పార్క్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో మంచిగా నిర్మించిన పార్క్ ను అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓ బడా నాయకుడు అధికార పార్టీ నాయకులు ఏం చేసినా చెల్లుతుంది కదా అని అధికార బలంతో మంగళవారం రాత్రి జేసీబీ లతో ఎదిగిన చెట్ల ను,పార్కు ను నెలమట్టం చేయడం జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మొక్కలను నాటి చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించండి అని చెప్పుతుంటే మరోవైపు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేయడం చాలా విడ్డురంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్క్ ను ధ్వంసం చేసిన వారిపై వెంటనే ప్రభుత్వం,అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గ్రామస్తులతో కలిసి తెలిపారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : అంకిత భావంతో పని చేస్తేనే ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుందని ఎంఈఓ బచ్చల సత్తయ్య అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, పి.పద్మ, శ్రీ చరణ, లకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తోటి ఉపాధ్యాయులు విద్యార్థులు, పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ అమరేందర్ బుధవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల ఎదుగుదలకు కృషిచేసిన ఉపాధ్యాయులను మనం గౌరవించుకోవాలని అన్నారు. బదిలీపై వెళ్లడం సర్వసాధారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ అజముద్దీన్,మల్లం ఐలయ్య గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన ఆనరాశి పోచయ్య (45) ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, అతని సన్నిహితుల ద్వారా మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, బజార్ చిన్న తిరుమల గౌడ్, పంపరినగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

## శ్రీనివాస్ పటేల్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో రాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్ పటేల్ జన్మదినం సందర్భంగా బుధవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈయొక్క కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు జూనియర్ అసిస్టెంట్ ఇందూర్ కృష్ణ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్ మరియు వివిధ గ్రామాల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే చరిత్రలో

## నిలిచిపోయే పథకాలు మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే చరిత్రలోనే నిలిచిపోయే పథకాలు అని రాయికోడ్ మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య తెలిపారు 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డుల పంపిణీ మరియు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని స్పష్టం చేశారు.